క్లుప్తంగా

బాధిత కుటుంబానికి చేయూత



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు తలారి ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి చేయూతను అందించడానికి గల్ఫ్ బ్రదర్స్ అసోసియేషన్ సభ్యులు నగదును జమా చేశారు. మృతుడి ఇద్దరు కూతుర్ల పేరు మీద రూ. యాభై వేలు చొప్పున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి డిపాజిట్ చేసిన బాండ్లను అందజేశారు. కృష్ణ, గుర్క అబ్బులు, గంగారాజు, నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని స్నేహ సొసైటీలో బుధవారం స్వర్గీయ భూలోకం చలపతిరావు జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్ల పంపిణీ, అన్నదానం చేశారు. సంఘ ప్రతినిధులు రాజ్ కుమార్ సుబేదార్, సూర్య ప్రకాష్, సభ్యులు శ్రీధర్ రావు, రాకేష్ కుమార్, వినోద్‌రెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు అభినందన



సిరికొండ: ఇటీవల వెలువడిన ఎస్సెస్సీ ఫలితాల్లో మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా బుధవారం విద్యార్థులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీఈవో దుర్గాప్రసాద్‌లు వేర్వేరుగా అభినందించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో సిరికొండ రాజవ్వ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి బుధవారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశాల మహేందర్ ఐదువేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామస్తులు దేవరాజు, లక్ష్మణ్, రాజేశ్వర్‌గౌడ్, బాల్‌రాజ్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని లొంక రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో బుధవారం ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. దాత తాపీ మేస్త్రీ గురువయ్య, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, జీవన్ రెడ్డి, బోయిడి ప్రకాష్, నవీన్, లక్ష్మీనారాయణ, గంగాధర్, బాలయ్య, సాంబయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో బుధవారం ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో మదర్ హుడ్ ఆస్పత్రి సహకారంతో వడదెబ్బపై అవగాహన కల్పించే కరపత్రాలను జిల్లా జడ్జి కుంచాల సునీత ఆవిష్కరించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. స్వచ్ఛంద సేవా సంస్థలు సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. వడదెబ్బపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నివారణ మందులను అందజేయాలన్నారు. వేదిక ప్రతినిధులు ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, శంకర్, రాజేందర్, రవీందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీలు అస్తవ్యస్తం

- మాధవనగర్‌లో కంపుకొడుతున్న మురికికాలువలు
- గడ్డి, చెత్తతో కూరుకుపోయిన వైనం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు



మాధవనగర్‌లోని ప్రధాన రహదారి పక్కన అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని 4వ డివిజన్ మాధవనగర్ గ్రామంలో డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా మారాయి. గ్రామంలో కొన్ని మురికికాలువలు గడ్డి, చెత్తతో కూరుకుపోయి కంపుకొడుతున్నాయి. మరికొన్నింటికి సీసీ నిర్మాణం లేక మట్టిలోనే మురికి నీరు పారుతోంది. కనీసం ఉన్న డ్రెయినేజీలను శుభ్రం చేసేవారు లేక పిచ్చిమొక్కలు, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురికినీరు పారడం లేదు. దీంతో డ్రెయినేజీలు నిండిపోయి పరిసరాల్లో దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సీసీ నిర్మాణాలు లేకుండా..

మాధవనగర్ గ్రామంలో చాలావరకు డ్రెయినేజీలు మట్టితో ఏర్పాటు చేసినవే ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువల్లో నీరు రోడ్డు పక్కనున్న కాలువ మాదిరిగా ఉన్న స్థలం నుంచి ప్రవహిస్తున్నాయి. వర్షకాలంలో డ్రెయినేజీల్లో నీరు నిండిపోయి ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. మాధవనగర్‌లో ఇంటి పన్నులు ఆశాజనకంగా వసూలైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. కానీ ప్రజలకు కావసిన మౌలిక వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టి, తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.





పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో నిండిన మురికికాలువలు

డ్రెయినేజీలను శుభ్రం చేయడం లేదు..

మాధవనగర్‌లో అసలు డ్రెయినేజీలను పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేయడం లేదు. మురికికాలువల్లో పిచ్చిమొక్కలు పెరగడంతోపాటు వ్యర్థాలు పేరుకుపోవడంతో మురికినీరు పారకం నిలిచిపోయింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి గ్రామంలో నూతన డ్రెయినేజీలను నిర్మించాలి. –స్వామి, మాధవనగర్

ఘనంగా మేడే ఉత్సవాలు



సీపీఎం కార్యాలయం వద్ద..



నగరంలోని శ్రామిక భవన్‌లో జెండాను ఎగురవేస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు

డిచ్‌పల్లి/ధర్పల్లి/నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌నాగారం/మోపాల్/ఖలీల్‌వాడీ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం కార్మిక దినోత్సవం మేడే ను వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో కార్మిక జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కోసం పోరాడి అమరులైన చికాగో కార్మికులకు నివాళులర్పించారు. అప్పుడు సాధించుకున్న 8 గంటల పనిదినాలను కాలేరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఐక్యతతో కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చుకోవచ్చని, ప్రభుత్వాలు వారికి బాసటగా నిలబడ్డప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సీపీఐ ఎంఎల్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ దాని అనుబంధ పార్టీలు, సీపీఎం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో సీపీఐ ఆధ్వర్యంలో..



నగరంలోని టీడీపీ కార్యాలయం వద్ద..



బీఎల్ఎఫ్ కార్యాలయం వద్ద..



ఘన్‌పూర్ గ్రామంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..



నగరంలోని కోటగల్లీలో..



మోపాల్ మండల కేంద్రంలో..



నగరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



నగరంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నేతలు

కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



పెగడపల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

బోధన్‌రూరల్/ బాల్కొండ/ వేల్పూర్: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బోధన్ మండలంలోని పెగడపల్లి, కల్దుర్కి గ్రామాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మూడు నియోజకవర్గాల్లో గెలిచిన ఘనత నాదని, గెలిచినా, ఓడినా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒప్పందంలోనే ఎంపీ అర్వింద్‌కు కాంగ్రెస్ మద్దతు ఇచ్చిందన్నారు. ఎంపీగా అర్వింద్ జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా, నాయకులు సంజీవ్ కుమార్, వీఆర్ దేశాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముప్కాల్ మండలం కొత్తపల్లి, రెంజర్ల, వేల్పూర్ మండలం మోతె, అక్లూరు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచితవిద్య

నిజామాబాద్‌అర్బన్: పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కాకతీయ జూనియర్ కళాశాలలో ఉచిత విద్య అందిస్తామని విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ విజయలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. 8.0 జీపీఏ పైన సాధించిన వారికి ఫీజులో రాయితీ ఇస్తామన్నారు. వివరాలకు 9182029525, 9177556270ను సంప్రదించాలన్నారు.

రాజ్యాంగమే మాకు పవిత్ర గ్రంథం

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో జోరుగా ప్రచారం

సుభాష్ నగర్: అంబేడ్కర్ రాసిన భారత రాజ్యాంగం తమకు పవిత్ర గ్రంథమని, మహాభారతం, బైబిల్, ఖురాన్‌తో సమానమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బుధవారం నగరంలోని 9వ డివిజన్ ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీ నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని తాము రద్దు చేస్తామని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. మోదీతోనే దేశ అభివృద్ధి సాధ్యం అని నమ్ముతున్నారని, దేశ ప్రజలందరూ ఆయన వెంట ఉన్నారన్నారు. ఇందూర్‌లో మరోసారి కాషాయ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. కార్పొరేటర్ సాదు సాయివర్ధన్, నాయకులు నాగరాజు, కిరణ్, కర్ణవర్ధన్, సాయినాథ్ మారుతి, అంబదాస్, ముక్తార్ సింగ్ పాల్గొన్నారు.



9వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నాయకులు

రాజకీయ నేతలకు క్రీడలకు సంబంధం లేదు



మాట్లాడుతున్న సయ్యద్‌ఖైసర్

నిజామాబాద్‌నాగారం: క్రీడా సంఘాల్లో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని, రెండు రెండు సంఘాలతో క్రీడాకారులకు తీరని అన్యాయం జరుగుతుందని జాతీయ అథ్లెటిక్స్ గోల్డ్ మెడలిస్టు సయ్యద్‌ఖైసర్ అన్నారు. నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అథ్లెటిక్స్ సంఘంలో రాజకీయ నాయకుడు ఏవిధంగా అధ్యక్షుడిగా ఉంటాడని, ఒలింపిక్ సంఘం చైర్మన్‌కు క్రీడలతో సంబంధం లేదన్నారు. జిల్లాలో వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, తదితర క్రీడ సంఘాలు రెండు, రెండు ఉండడం వల్ల క్రీడాకారులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో జరుగుతున్న అన్యాయలపై విచారణ చేసి న్యాయం చేయాలన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న మహేశ్‌కుమార్‌గౌడ్

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో వారు పాల్గొని, మాట్లాడారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఎంపీ అర్వింద్ జిల్లా అభివృద్ధికి ఏమి చేశారని ప్రశ్నించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, ఆకుల సుజాత, గడుగు గంగాధర్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	71,600	వెండి (కిలో)	84,000
22 క్యారెట్స్	66,045		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 1.40 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 10.45, 4.40, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రత్నం (తెలుగు) - 11.30, 2.45, 6.00, 9.15
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)-1.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35, బడే మియా చోటే మియా (3డీ హిందీ)-7.15
స్క్రీన్-3	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 1.00, టిల్లు స్క్వేర్ (తెలుగు)-4.00, 10.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 7.10
స్క్రీన్ -4	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 1.10, కొంచెం హట్‌కే (తెలుగు) - 4.35, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు) - 7.15, 10.40
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్ (తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	రత్నం (తెలుగు)

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

వేల్పూర్: మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, నాయకులు, మండల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లికి చెందిన పలు యువజన సంఘాలకు చెందిన యువకులు బుధవారం బీజేపీలో చేరారు. మామిడిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి యువకులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, తరుణ్, వంశీ, పోచంపాడ్ శ్రీను, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని నీటిసరఫరా పైపులైన్ వాల్స్ మార్చడం, పైపులైన్ల లీకేజీలకు మరమ్మతులు చేపడతున్నట్లు ఆయన తెలిపారు. దీంతో గౌతం నగర్, నాందేవ్ వాడ(పాత), నాందేవ్ వాడ (అర్చన హాస్పిటల్), గోల్ హనుమాన్, వినాయక్ నగర్, తిలక్ గార్డెన్ ఏరియా, ఎల్లమ్మగుట్ట, మహాలక్ష్మీ నగర్, మిర్చి కాంపౌండ్, సుభాష్‌నగర్, కంఠేశ్వర్ (కొత్త), కంఠేశ్వర్ (పాత), పంచాయతీరాజ్ కాలనీ, కంఠేశ్వర్ (గడ్డ), గంగస్థాన్ (ఫేజ్-1). ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదన్నారు. ఆయా ప్రాంతాల్లో వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.